


Regd.No : AP-03-0000025

# సింహగర్జన

www.simhagarjana.com




ప్రచురణ : పిఠాపురం సంపుటి : 2 సంచిక : 637 ఎడిటర్ : డా. సునీల్ కుమార్ యాండ్ర సోమవారం 12 జనవరి 2026 పేజీలు : 4 వెల : అమూల్యం

## ప్రాణం పెట్టి పాలన చేస్తున్న

# పవనన్నా...



## - మీ దృష్టి నూరు శాతం పిఠాపురం పై ఉండాలన్నా..- ప్రజల మనోభావం...

**స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లకు దగ్గర బడుతున్నా.. ఓటర్లను ఓటర్లగానే చూస్తున్న తరుణంలో పిడుగులా పిఠాపురంలో కాలు మోపిన కళ్యాణ్ కొణిదల పిఠాపురం అనే కుటుంబంలో కొడుకై, ప్రతి కుంభంలోని సమస్య తన కుటుంబ సమస్యగా భావించి కొత్త ఆలోచనలకు పునాది వేశారు.**




పదేళ్లు తాను స్థాపించిన పార్టీకి ఆయువై నిలచిన ప్రతి ఒక్కరిని గుండెలకు హత్తుకున్నారు. ఆంధ్రా కుక్కలు చించిన విస్తరిలా అవడం, రైతన్నలు ఆత్మ హత్యలు చేసుకోవడం, స్వచ్ఛమైన త్రాగునీరు లేక కిడ్నీ వ్యాధులతో ప్రజలు అల్లాడిపోవడం, ఆంధ్రావని భారతావనిని ఆదర్శంగా తీసుకుని మరో స్వాతంత్ర్య ఉద్యమం చేయాలా..? అనే సందిగ్ధతలో ప్రజలు కొట్టుమిట్టాడుతున్న తరుణం. మహానుభావుడు నందమూరి తారక రామారావు స్థాపించిన ఆంధ్రుల ఆత్మ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా నినదించిన తెలుగు దేశం పార్టీ కొనవుపిరితో కొట్టుమిట్టాడు సమయంలో నిఖార్సైన భారతీయునిగా, ఆంధ్ర ప్రాంత అంధకారాన్ని తొలగించే జ్యోతిలా రాజకీయ చతురత కలిగిన చంద్రబాబుకు బాసటగా నిలిచారు పవన్ కళ్యాణ్. అన్నట్టుగానే కూటమి ఏర్పాటు తో అధికారాన్ని చేపట్టారు.

ప్రజల్లోంచి నాయకుడు పుట్టాలి కానీ.. జనాల్ని డబ్బుతో కొని నాయకుడు కాకూడదు అనే సిద్ధాంతాన్ని నమ్మిన నాయకుడు పవన్ కళ్యాణ్. ప్రజలకు సేవ చేయాలని, సమాజాన్ని ఉద్ధరించాలని రాజకీయాల్లోకి వచ్చిన వారి లెక్కలు తీస్తే ఎవరూ కానరారు పవన్ తప్ప.

అందుకే పిఠాపురం ప్రజలకు పవన్ కళ్యాణ్ అంటే ప్రాణం. ఒక్కసారి ఎమ్మెల్యే అయితే ప్రజల సొమ్ము వేలల్లో పింఛను రూపంలో అనుభవించే ఈ... ఆ రోజుల్లో, ప్రభుత్వ వసతులు వద్దన్న వారు, వదులు కున్న నాయకులు ఎవరైనా వున్నారా అంటే లేరనే చెప్పాలి. అంత ఎందుకు మంత్రిగా ప్రభుత్వం నుండి పొందాల్సిన వేలల్లో జీతాన్ని వదులుకున్నవారు ఉన్నారా...? లేరని చెప్పాలి. కానీ ఇవేవీ తనకు వద్దని, తన వసతులు తాను ఏర్పాటు చేసుకుని, తనకు వచ్చే జీతాన్ని పిఠాపురం నియోజకవర్గం లోని తల్లి తండ్రులను కోల్పోయిన చిన్నారులకు నెలకు రూ.5 వేలు చొప్పున అందజేస్తున్న మనసున్న నాయకుడు పవన్ కళ్యాణ్.

ఓట్లు వేసిన పాపాన ప్రజలు నాయకుల చేతిలో బందీలు కాకూడదని, ఎప్పుడైతే ప్రజాప్రతినిధి అవినీతికి తావులేకుండా ప్రజల తరపు ప్రజలచే ఎన్నుకోబడిన వారిగా నిఖార్స్ గా సేవలు అందిస్తే దేశం ఎప్పుడో సస్యశ్యామలం అయ్యేదని... యువత మేల్కొని దేశం పట్ల, రాష్ట్రం పట్ల, బాధ్యతగా మెలగాలని తాను అభివృద్ధి చెందితేనే దేశం పురోగమిస్తుందని అందరూ నమ్మాలని పవన్ చెప్పే మాటలు యువత గుండెల్లో గూడు కట్టుకున్నాయి.





గడచిన 25 ఏళ్లుగా ఉప్పాడ సముద్ర తీర ప్రాంతం తీవ్రమైన కోతకు గురికావడం, కోత శాశ్వత నివారణకు పవన్ కళ్యాణ్ డిప్యూటీ సిఎంగా, పిఠాపురం శాసన సభ్యునిగా తీసుకున్న నిర్ణయం మత్స్యకారులకు, వారి జీవితాలకు భరోసాను ఇచ్చింది. తరతరాలుగా పశువుల సంత దిక్కులేని దీనస్థిలో ఉంటే... పవన్ చూపు అటువైపు పడి అదొక ఆధ్యాత్మిక వైభవ స్థలమని, చరిత్ర తెలుసు కున్న మరు క్షణమే ఆధునీకరణ పనులు చేపట్టి అభివృద్ధి చేయడం హర్షణీయం.

అంతే కాదు పిఠాపురం కేంద్రంగా విరాజిల్లుతున్న పాదగయ క్షేత్రం, కుంతీ మాధవుని ఆలయం, శ్రీపాద వల్లభుని దేవాలయం, దత్తాత్రేయ ఆలయం ప్రసిద్ధి చెందినవి. అందుకే దేశవ్యాప్తంగా హిందూ భక్తులు విశ్వసించే హైందవ పుణ్య క్షేత్రంగా విరాజిల్లుతున్న ఈ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని అటువైపుగా అడుగులు వేయడం స్వాగతించదగ్గ విషయం.

### - పిఠాపురం నియోజకవర్గంలో పిడి రాజకీయానికి వేదిక ఎందుకు అయ్యింది...?

### - ప్రజా సమస్యలు, పారిశుధ్యం ఎందుకు పడకేసింది...?

### - శాసన సభ్యుని దృష్టికి ఎందుకు చేరడం లేదు..?

బిజెపి, జనసేన, టీడీపీ కూటమిగా వైసీపీని మట్టి కరిపించి అధికారం చేపట్టి పాలన సాగిస్తున్నా... మెజారిటీ నియోజకవర్గాల్లో టీడీపీ, జనసేన మధ్య సఖ్యత లేదనేది సత్యమని సర్వత్రా కోడై కూస్తోంది. అదే తీరు పిఠాపురంలోనూ వుంది. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ సఖ్యతతో ముందుకు సాగడం వలన పాలన గుమ్మనంగా సాగుతుంది. పవన్ గెలుపు తరువాత పిడి రాజకీయం మొదలయ్యింది అంటున్నారు స్థానిక మేధావులు. ప్రతీ చిన్న విషయాన్ని పవన్ కళ్యాణ్ కు ఆపాదించడం మంచిది కాదన్నది వారి ఉద్దేశం.

ప్రజా సమస్యలను, స్థానిక సమస్యలను శాసన సభ్యుని దృష్టికి తీసుకు పోవడంలో అధిక సంఖ్యాక నాయకత్వం విఫలమైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పిఠాపురం మున్సిపల్ కమీషనర్ అలసత్వం వలననే పిఠాపురం నగర పారిశుధ్యం పడకేసిందనే విమర్శలు గుప్పుమంటున్నాయి. 150 మంది పారిశుధ్య కార్మికులు ఉండాల్సిన చోట 60 మందితో పబ్బం గడుపుతున్నారని పట్టణ వాసులు వాపోతున్నారు. పారిశుధ్య కార్మికుల నియామకం చేపట్టాలని అధికార పార్టీకి చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు తీర్మానాలు చేసి సంబంధిత శాఖకు నివేదికలు పంపినా బుట్ట దాఖలా చేశారని కూటమి సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా శాసన సభ్యులు ఇక్కడి సమస్యను నేరుగా వారికి చేర్చే ప్రత్యేక వ్యక్తిని ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. కొత్త నీటిలో పాత నీరు కలసి కలుషితం చేసిందని... పదవులపై ఆరాటం తప్ప ప్రజా సమస్యలు అధి నాయకునికి చేర్చడంలో విఫలం చెందారని అనేకమంది వాపోతున్నారు. సమస్య పవన్ కళ్యాణ్ చెవిన పడితే తీరి పోతుందని... కానీ అక్కడకు చేరడం లేదని నిరుత్సాహాన్ని వ్యక్తపరుస్తున్నారు పిఠాపురం నియోజకవర్గం ప్రజలు.

- బత్తుల ప్రకాష్ బాబు, సబ్ ఎడిటర్, సింహగర్జన పత్రిక

## అత్యంత అరుదైన ఘనత సాధించిన

# పవన్ కళ్యాణ్

### - పురాతన జపనీస్ కత్తిసాము కళ 'కెంజుట్సు'లో అధికారికంగా ప్రవేశం

### - జపనీస్ మార్షల్ ఆర్ట్స్‌లో చారిత్రాత్మక ప్రపంచ గుర్తింపు పొందిన పవన్ కళ్యాణ్



హైదరాబాద్, సింహగర్జన సంపాదకుడు డా సునీల్ కుమార్ యాండ్ర, జనవరి 11 : పవన్ కళ్యాణ్ బహుముఖ ప్రజ్ఞాశాలి. సినీ రంగంలో నటుడిగా చెరగని ముద్ర వేశారు. నటుడిగా మాత్రమే కాకుండా రచయితగా, దర్శకుడిగా, స్టంట్ కోఆర్డినేటర్ గా, కొరియోగ్రాఫర్ గా, గాయకుడిగా ఇలా పలు విభాగాల్లో తన ప్రతిభను చాటుకున్నారు. అలాగే రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ, ప్రజా నాయకుడిగా మన్ననలు పొందుతున్నారు. మార్షల్ ఆర్ట్స్ లోనూ ప్రావీణ్యులైన పవన్ కళ్యాణ్, ఓ అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నారు. ప్రాచీన జపనీస్ కత్తిసాము కళ అయిన 'కెంజుట్సు'లో అధికారికంగా ప్రవేశం పొందడం ద్వారా ఒక గొప్ప అంతర్జాతీయ గౌరవాన్ని సాధించారు. మూడు దశాబ్దాలకు పైగా ఆయన క్రమశిక్షణతో సాగించిన సాధన, పరిశోధన, మార్షల్ ఆర్ట్స్ పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనంగా ఈ అరుదైన ప్రపంచ స్థాయి గుర్తింపు లభించింది.

2



2

## అన్నపూర్ణ అన్నారు నాడు...

## ఎర్రోళ్లను చేస్తున్నారు నేడు...!

### - వింటున్నారు కదా అని హరికథలు చెప్తే...

### - ఆంధ్రుల తెగువకు అర్థాలు మారనున్నాయా...?

ఉమ్మడి ఆంధ్రా శకం ముగిసింది. వీడిన ఆంధ్ర ప్రాంతానికి అప్పుడు ఇప్పుడు అన్యాయం జరుగుతూనే వుంది. ఉమ్మడి ఆంధ్రాగా ఉన్నపుడు పాలించిన పాలకులు తెలంగాణా ప్రాంతానికే ప్రాధాన్యత ఇవ్వడంతో ఆంధ్ర ప్రాంత ధనిక వర్గం ఇటు వైపే పెట్టుబడులు పెట్టడానికి మొగ్గుచూపడంతో అన్ని రంగాల్లో ఆంధ్రా వెనుకబడింది. తెలంగాణ, ఆంధ్ర ప్రాంత తెలుగు వారు ఓటు మాత్రమే కసిగా వేస్తారని, పాలనలోని లోటుపాట్లు పట్టించుకోరని పూర్వం భావించేవారు. సుమారుగా 11 సార్లు ఉమ్మడి ఆంధ్రగా ప్రభుత్వాలు ఏర్పడితే, 2 దఫాలు తెలంగాణగా, 2 దఫాలు ఆంధ్రాగా ప్రభుత్వాలు ఏర్పడినా రాజకీయాలను వ్యాపరంగాను, ఓటర్లను కొనుగోలు వస్తువులుగాను మార్చిన నాయకులు ప్రజలను మాయచేశారు అనడంలో అతిశయోక్తి కానేకాదు.. ఇప్పుడు 3వ దఫా ఏర్పడిన తెలుగు ప్రాంత ప్రభుత్వాల పాలనలో గడిచిన లోపాలను ప్రజలముందు ఉంచి జరిగిన తప్పులపై పోస్టుమార్టం చేయడం స్వాగతించదగ్గ విషయం.

# అత్యంత అరుదైన ఘనత సాధించిన పవన్ కళ్యాణ్




సినిమాలు, రాజకీయాల్లోకి ప్రవేశించకముందే పవన్ కళ్యాణ్ మార్షల్ ఆర్ట్స్ ప్రయాణం ప్రారంభమైంది. కరాటే మరియు సంబంధిత యుద్ధకళల పట్ల అమితమైన ఆసక్తి కలిగిన పవన్ కళ్యాణ్, చెన్నైలో ఉన్న సమయంలో కఠినమైన శిక్షణతో పాటు నిరంతర సాధన చేసి, సాంకేతికంగా మరియు తాత్వికంగా బలమైన పునాది ఏర్పరుచుకున్నారు. కాలక్రమేణా, శారీరక సాధనకే పరిమితం కాకుండా, జపనీస్ సమురాయ్ మార్షల్ సంప్రదాయాలపై లోతైన అధ్యయనం చేసి, పరిశోధించి, అత్యంత నిబద్ధతతో వాటిని అనుసరించారు.

మార్షల్ ఆర్ట్స్ పై ఆయన అవగాహన సినిమాల రూపంలోనూ ప్రతిబింబించింది. అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి, తమ్ముడు, ఖుషి, అన్నవరం, ఓజీ వంటి చిత్రాల ద్వారా ఈ మార్షల్ కళలను తెరపై ప్రదర్శిస్తూ, వాటికి విస్తృత గుర్తింపు మరియు ప్రజాదరణ తీసుకొచ్చారు.

మార్షల్ ఆర్ట్స్ పట్ల ఆయన చూపిన నిరంతర, దీర్ఘకాలిక అంకితభావాన్ని గుర్తించిన అంతర్జాతీయ సంస్థలు, పవన్ కళ్యాణ్‌కు పలు ప్రతిష్ఠాత్మక గౌరవాలు అందించాయి. జపాన్ సంప్రదాయ యుద్ధకళల్లో అత్యంత గౌరవనీయమైన సంస్థలలో ఒకటైన 'సోగో బుడో కన్‌రి కై' నుంచి ఆయనకు ఫిఫ్త్ డాన్ (ఐదవ డాన్) పురస్కారం లభించింది. అలాగే, జపాన్ వెలుపల 'సోకే మురమత్సు సెన్సై'లోని 'టకెడా షింగెన్ క్లాన్'లో ప్రవేశం పొందిన తొలి తెలుగు వ్యక్తిగా ఆయన నిలిచారు. ఇది జపాన్ వెలుపల చాలా అరుదుగా లభించే గౌరవం.

అంతేకాకుండా, గోల్డెన్ డ్రాగన్స్ సంస్థ ద్వారా ఆయనకు "టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్సు అనే విశిష్ట బిరుదుతో సత్కారం కూడా జరిగింది.

అధునాతన శిక్షణలో భాగంగా, భారతదేశంలో జపాన్ యుద్ధకళలలో అగ్రగణ్యులలో ఒకరైన ప్రముఖ బుడో నిపుణుడు హాన్షి ప్రొఫెసర్ డాక్టర్ సిద్ధిక్ మహ్మూదీ వద్ద పవన్ కళ్యాణ్ శిక్షణ పొందారు.

ఆయన మార్గదర్శకత్వంలో పవన్ కళ్యాణ్ 'కెండో'లో సమగ్ర శిక్షణ పొంది, ఉన్నత స్థాయి సాంకేతిక నైపుణ్యం మరియు లోతైన తాత్విక అవగాహనను సంపాదించారు.

ఈ మైలురాయి ద్వారా సినిమా, శాస్త్రీయ యుద్ధకళలు, యుద్ధ తత్వశాస్త్రం.. ఈ మూడింటినీ అంతర్జాతీయ వేదికపై సమన్వయం చేయగలిగిన అతి కొద్దిమంది భారతీయ ప్రముఖుల్లో ఒకరిగా పవన్ కళ్యాణ్ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.

యుద్ధకళ సాధకులు, అభిమానుల దృష్టిలో కెంజుట్సులో పవన్ కళ్యాణ్ ప్రవేశం అనేది కేవలం ఒక గౌరవం మాత్రమే కాదు.. క్రమశిక్షణ, వినయం, నిరంతర అభ్యాసం వంటి విలువలతో నిండిన జీవితకాల ప్రయాణానికి ప్రతిబింబం. ఈ విలువలు మార్షల్ ఆర్ట్స్‌కు మాత్రమే కాకుండా పవన్ కళ్యాణ్ వ్యక్తిగత సిద్ధాంతాలకు కూడా లోతుగా అనుసంధానమై ఉన్నాయి

# అన్నపూర్ణ అన్నారు నాడు... ఎర్రోళ్లను చేస్తున్నారు నేడు...!

తల తెలంగాణ అయి వీడిన చెప్పుకో దగ్గ ఇబ్బందులు లేక పాలనను కొనసాగించారు. కానీ వీడిన ఆంధ్ర రాజధాని లేక, ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ నుండి పాలన చేసుకునే వీలున్న లొసుగుల లొల్లిలో వీడాల్సిన పరిస్థితులు ఆంధ్రాకు దాపురించాయి. విభజన అనంతరం ఏర్పడిన నూతన ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు తన మార్కును చూపారు. ప్రతిష్ఠాత్మక మైన రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం నీటిపారుదల ప్రాజెక్టు పూర్తి చేయాలన్న సంకల్పానికి పాలనా అవగాన లోపంతో వైసీపీ ఆంధ్ర అభివృద్ధిని దిగజార్చింది అని అటు అమరావతి రైతులు, ప్రజలు, మేధావులు ముక్త కంఠంతో వ్యతిరేకించారు. గడచిన ఎన్నికల్లో కూటమికి అధికారాన్ని కట్టబెట్టారు. పాలనలో తన అనుభవాన్ని, కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ చేయుతతో, ఇటు జనసేన నాయకులు డిప్యూటి సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ సంపూర్ణ సహకారంతో గాడి తప్పిన పాలనను గాడిలో పెట్టారు. కేంద్ర సహకారంతో రాజధాని అమరావతి పనులను పరుగులు తీయిస్తున్నారు కూటమి పాలకులు.

పోలవరం పనులను కూడా ఎక్కడ జాప్యం లేకుండా నిర్దేశించుకున్న సమయానికి పూర్తి చేయాలన్న ధ్యేయంతో చిత్త శుద్ధితో పనులు పూర్తి చేస్తున్నారు. కూటమి పాలన పట్ల ప్రజలు పూర్తి సంతృప్తితో వున్నారు. కానీ 11 సీట్లకే పరితమైన పార్టీ కళ్ళ ముందు జరిగే పనులపై విషం కక్కే ఆరోపణలపై నిశితంగా పరిశీలిస్తున్నారని, నాయకుల పనితీరుపట్ల విసుగెత్తి పోయిన ఆంధ్ర ప్రజలు అంతా గమనిస్తున్నారని... రాష్ట్రాన్ని నట్టేట ముంచిన నాయకుల ఫీట్లు ఇకమీదట వారికి కలసిరావని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇకనైనా బాధ్యత గల నాయకులు ఆంధ్రా అభివృద్ధికి సహకరించాలి కానీ మోకాళ్ళు అడ్డుపెట్టి దిగజార్చే పరిస్థితులను ఆంధ్రా ప్రజలు వ్యతిరేకించడమే కాక ఉద్యమిస్తారని గ్రహించాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

**- బత్తుల ప్రకాష్ బాబు, సబ్ ఎడిటర్, సింహగర్జన పత్రిక**

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

## -బిఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ







జహీరాబాద్)

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని బిఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ అన్నారు. ఆదివారం బాగారెడ్డి క్రీడా మైదానంలో ఖిజర్ యఫై గోల్డ్ కప్.4 నూతనంగా గెలుపొందిన సర్పంచ్ లు చస్మా ఉద్దీన్, చల్లా శ్రీనివాస్ రెడ్డి, రాథోడ్ మోహన్ లతో కలిసి మ్యాన ఆఫ్ ది మ్యాచ్ బహుమతులను ప్రధానం చేశారు. మధ్యాహ్నం జరిగిన మ్యాచ్ కు ముఖ్య అతిధులుగా హాజరైన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తట్టు నారాయణ, మండల బీఆర్ఎస్ సర్పంచులు మాట్లాడుతూ ఖిజర్ యఫై గోల్డ్ కప్ తో జహీరాబాద్ లాంటి ద్వితీయ శ్రేణి నగరం పేరు దేశంలో మారుమోగుతుందని, దేశం నలుములల నుంచి క్రీడాకారులను పరిచయం చేసి స్థానిక యువకులను క్రికెట్ పై మక్కువ పెరిగే విదంగా ఖిజర్ యఫై చొరవ చూపడం అభినందనీయం అని, దేశంలో ఎక్కడ లేని విదంగా ఒక వ్యక్తిగత టొర్ని ఇంత పెద్ద మొత్తం 7 లక్షల విన్నర్, 4 లక్షల రన్నర్ ప్రైజ్ మనీతో టొర్ని నిర్వహిస్తూ ఇక్కడి నుంచి ఆటగాళ్లను రంజి, జోనల్ స్థాయి ఆటల్లో ప్రమోట్ చెయ్యాలని అన్నారు. అస్రర్ సీసీ ఔరంగబాద్ మరియు నాయిమ్ ఎలెవన్ నిజామాబాద్ సీసీ మధ్య జరిగిన పోరులో టాస్ గెలిచి అస్రర్ సీసీ బ్యాటింగ్ ఎంచుకోవడంతో నిర్ణిత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టనికి 178 పరుగులు చేయడంతో 179 పరుగుల లక్ష్యంతో బరిలోకి నిజామాబాద్ సీసీ జట్టు 19.2 ఓవర్లలో 153 పరుగులు చేసి అలౌట్ అవ్వడంతో అస్రర్ సీసీ 26 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి సెమి ఫైనల్ కు అర్హత సాధించింది. 21 పరుగులు చేసి, 3 వికెట్లు సాధించడంతో హమీద్ రజా కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ఇచ్చారు. రెండవ మ్యాచ్ లో జోహార్పా శేకపూర్ సీసీ మరియు డిసి ఎలెవన్ ఫరిద్ జట్ల మధ్య జరిగిన పొరులో శేకపూర్ సీసీ టాస్ గెలిచి బ్యాటింగ్ చేస్తూ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టనికి 224 పరుగులు చేయడంతో 225 పరుగుల లక్ష్యంతో డిసి బరిలోకి దిగి 20 ఓవర్లలో 201 పరుగులే చేయడంతో 23 పరుగులతో శేకపూర్ సీసీ విజయం సాధించి క్వార్టర్ ఫైనల్లో ప్రవేశించింది. ముఖ్య అతిధులు తట్టు నారాయణ, మొహమ్మద్ చెష్మోద్దీన్ ,చల్లా శ్రీనివాస్ రెడ్డి ,రాథోడ్ మోహన్ చేతుల మీదుగా వెయ్యి రూపాయల నగదు, ట్రోఫీతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ప్రధానం మరియు అదనంగా తట్టు నారాయణ మరియు వారి సోదరుడు తట్టు విశ్వనాథ్ లు శేఖాపూర్ జట్టుకు పది వేయిల రూపాయలు నగదు రివార్డును సైతం అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సురేష్ ,తులసి దాస్ గుప్తా ,ప్రభాకర్,శ్రీకాంత్ , ఫైయాజ్ ,సాయిరెడ్డి, బూడిదిపాడు రాజు, సన్నీ, శ్రీకాంత్, ప్రభు

ఆహ్వాన కమిటీ చైర్మన్ రాములు నేత, మీడియా ఇంచార్జ్ మహేబూబ్ అలీ, అదం యఫై, అబుద్ యఫై, తహ యఫై, నిర్వాహకులు మాక్సుద్ అలీ, మొహమ్మద్ అలీ, రాంచరణ్, వ్యాఖ్యాతలు అబ్దుల్లా సిద్దిఖీ, తయ్యబ్ అలీ, జయచంద్ రాథోడ్, విజయ్ రాథోడ్, మొహమ్మద్ జుబేర్, మొహమ్మద్ అమెర్, మొయిజ్ లష్కరి, అబ్దుల్ మజీద్, అమీర్ రేగుండా, శ్రీనివాస్ ముదిరాజ్, హిరు రాథోడ్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు, మొహమ్మద్ అబ్దుల్ వహీద్, రాకేష్ పబ్బతి తదితరులు పాల్గొన్నారు

# 18 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్‌గా మహమ్మద్ రఫీక్

జోగిపేట్)

ఆందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల బరిలో 18 వ వార్డు మహమ్మద్ రఫీక్ ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ జరగబోయే ఎలక్షన్ లో తెలంగాణ ఉద్యమ కారుడుగా బరిలో ఉంటానని టిఆర్ఎస్ పార్టీ తరఫున మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు 18 వ వార్డు ఓటర్లకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అవకాశం ఇస్తే అభివృద్ధి ఏంటో చూయిస్తానని రెండు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీలే గాని అభివృద్ధి జరగలేదని స్థానిక మాజీ ఎమ్మెల్యే అవకాశం ఇవ్వాలని తెలంగాణ ఉద్యమంలో ఎంతో పాత్ర పోషించానని ఈ మునిసిపల్ ఎలక్షన్ లో అవకాశం ఇస్తే గెలిచి వస్తానని ధీమా వ్యక్తం చేశారు.

## మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి విజయపాల్ రెడ్డిని శాలువాతో సన్మానం చేసిన ఉప సర్పంచ్ భీమన్న

ప్రతినిధి నాగల్ గిద్ద)

నాగల్ గిద్ద మండల పరిధిలోని ఉటుపల్లి పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఇటీవల ఉప సర్పంచ్ గా ఎన్నికైన భీమన్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి విజయపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఉప సర్పంచ్ భీమన్న కు ప్రముఖ న్యాయవాది మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి విజయపాల్ రెడ్డి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పార్టీ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి,సంజీవ్ కుమార్, వార్డు మెంబర్లు నర్సారెడ్డి, నాందేవ్, బసవరాజ్ ,శ్రీకృష్ణ రెడ్డి సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సెలవుల్లో ఇళ్ల భద్రతపై ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి



జహీరాబాద్)సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా ప్రజలు తమ స్వగ్రామాలకు, ఇతర పట్టణాలు మరియు దూర ప్రాంతాలకు ప్రయాణం చేయనున్న నేపథ్యంలో, ఇళ్లకు తాళం వేసి వెళ్లే సందర్భాల్లో దొంగతనాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జహీరాబాద్ సి ఐ సి శివలింగం ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, సంక్రాంతి పండుగలను దృష్టిలో ఉంచుకుని నిరంతర పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ముఖ్యంగా నివాస ప్రాంతాలు, అపార్ట్‌మెంట్లు, గ్రామాలు, పట్టణాల్లో గస్తీ పెంచి, రాత్రి వేళల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పండుగల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు చర్యలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రయాణానికి వెళ్లే ముందు తమ ఇళ్లకు సురక్షితంగా తాళాలు వేసుకోవాలని, విలువైన వస్తువులు, నగదు, బంగారం ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్‌లలో భద్రపరచాలని సూచించారు. అలాగే పొరుగువారికి లేదా సమీప బంధువులకు సమాచారం ఇవ్వడం, అవసరమైతే స్థానిక పోలీస్ స్టేషన్‌కు తెలియజేయడం ద్వారా అదనపు భద్రత పొందవచ్చని తెలిపారు. దొంగతనాలను నివారించడానికి పోలీస్ అధికారుల నియమ , నిబందనలు ఖచ్చితంగా పాటించాలని ఎస్పీ గారు తెలియజేయడం జరిగింది. అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా 112 నంబర్లకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ప్రజల సహకారంతోనే శాంతియుతంగా, సురక్షితంగా పండుగలను జరుపుకోవచ్చని సి ఐ తెలిపారు.

# జన సేవాదళ్ శిక్షణ తరగతుల్లో చేర్యాల ప్రాంత నాయకులు

చేర్యాల,జనవరి12(

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో జరుగుతున్న సిపిఐ జనసేవా దళ్ శిక్షణ తరగతులకు చేర్యాల ప్రాంత నాయకులు హాజరై శిక్షణ పొందుతున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ "భారత గడ్డపై వందేళ్లు" పూర్తి చేసుకున్న సందర్భంగా శత జయంతి ఉత్సవాల ముగింపు సభ ఈనెల 18న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు 40 దేశాల ప్రతినిధులు హాజరవుతున్నారని,రాష్ట్రం నుండి 5 లక్షల మంది కమ్యూనిస్టు కార్యకర్తలు పాల్గొనున్నట్లు తెలిపారు. యువతలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం,మానసిక పరివర్తన అవసరమని అన్నారు. జనసేవా దళ్ ప్రజలకు రక్షణగా ఉంటుందని విపత్కర పరిస్థితిలో పేద ప్రజలకు అండగా ఉంటూ ఎంతో ఆసరాగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.


# అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ రహీమ్

నారాయణ ఖేడ్ )

అంబేద్కర్ పూలే సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులుగా అబ్దుల్ రహీం ఎన్నిక అయ్యారు ఆదివారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో అంబేద్కర్ పూలే సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు గా అబ్దుల్ రహీం ను ఓట్ల రూపంలో 80 శాతం రాష్ట్ర కమిటీ సభ్యులు తమ తమ అభిప్రాయాలు, నిర్ణయాల ద్వారా రాష్ట్ర అధ్యక్షుడిగా అబ్దుల్ రహీం కు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి, సహాయ కార్యదర్శి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## వాలి బాల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన న్యాల్కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి. శ్రీనివాస్ రెడ్డి

న్యాల్కల్) న్యాల్కల్ మండలం మిరజాపుర్ బి హై స్కూల్ గ్రౌండలో వాలి బాల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన న్యాల్కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి. శ్రీనివాస్ రెడ్డి యూత్ క్రీడా కారులతో ముచటిస్తూ క్రీడాలో రాణించాలి అన్నారు. అట పోటీలో గెలుపు ఓటములు ఉంటాయి ధైర్యగా ముందుకు వెళ్ళాలి అని చెప్పారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ జహీరాబాద్ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి పి ఏ సి ఎస్ చైర్మన్ జగనాథ్ రెడ్డి సర్పంచ్ నిర్మల జగనాథ్ రెడ్డి గ్రామ ప్రజలు క్రీడా కారులు పాల్గొన్నారు.




# నేడు రక్తదాన శిబిరం

జహీరాబాద్, జనవరి 11)

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఈ నెల 12న స్థానిక పద్మశాలి భవన్ లో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు పద్మశాలి యువజన సంఘం ఒక ప్రకటనలో పేర్కొంది. సోమవారం ఉదయం 8.30 నుండి 1.00 వరకు రక్తదాన శిబిరం కొనసాగుతుందని, 60 సంవత్సరాలలోపు యువతీ యువకులు ఎవరైనా ఈ శిబిరంలో పాల్గొని రక్తాన్ని దానం చేయవచ్చని పేర్కొన్నారు. రక్తం దానం చేయడం ద్వారా మరొకరికి ప్రాణదాతగా నిలుస్తారని శిబిరంలో రక్తదానం చేసినవారికి ధ్రువపత్రం కూడా జారీ చేయబడుతుందని వివరించింది. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యువతీ యువకులు రావాలని పిలుపునిచ్చింది.

# ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించే వరకు ఉద్యమం

## - ఎన్డీఏ ప్రభుత్వం పై కాంగ్రెస్ నాయకుల ఆగ్రహం- జిల్లా, నగర కాంగ్రెస్ ఒకరోజు నిరసన రిలే దీక్ష




రాజమహేంద్రవరం, సింహగర్జన ప్రతినిధి, జనవరి 11 : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని, ఆ పథకంలో మహాత్మా గాంధీ పేరు తొలగించడానికి వీల్లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేసారు. ఉపాధి హామీ పథకం పేరు మార్పును నిరసిస్తూ స్థానిక గోకవరం బస్టాండ్ మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జిల్లా కాంగ్రెస్, నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం ఒకరోజు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ముందుగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు. ఎన్డీఏ ప్రభుత్వం ఉద్దేశ్య పూర్వకంగా ఈ పథకాన్ని నీరు గార్చడానికి, నిర్వీర్యం చేయడానికి కుట్రలు పన్నుతోందని కాంగ్రెస్ నాయకులు ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్, డిసిసి మాజీ అధ్యక్షుడు టి.కె.విశ్వేశ్వర్ రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్ తదితరులు మాట్లాడారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉండగా ఈ ఉపాధి హామీ పథకాన్ని అమల్లోకి తేవడం జరిగిందని, ఇప్పుడు ఎన్డీఏ ప్రభుత్వం దానిలో లోటుపాట్లు సవరిస్తున్నామనే సాకుతో ఈ పథకాన్ని నీరుగారిచే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. మహాత్మా గాంధీ పేరు తొలగించి విబిజి రాంజీ అనే పేరును పెట్టడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ పేరు కొనసాగించడంతో పాటు ఈ పథకంలో కేంద్రం వాటాను 90 శాతం గానే ఉంచాలని, ఉపాధి హామీ కూలీలకు 200 కల్పించాలని డిమాండ్ చేశారు. ఏఐసీసీ, పిసిసి పిలుపుమేరకు 45 రోజుల ఉద్యమ కార్యాచరణ ప్రారంభించడం జరిగిందని, దశలవారీగా ఎన్డీఏ ప్రభుత్వంపై తీవ్రమైన ఒత్తిడి తీసుకురావడానికి కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం కృషి చేస్తుందని వెల్లడించారు. ఈ పథకం పేరు మార్చడం ద్వారా కాంగ్రెస్ పార్టీ ఆనవాళ్లు లేకుండా చేయడానికి ఎన్డీఏ చేస్తున్న కుట్రలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తిప్పికొడతాయని స్పష్టం చేసారు. ఎన్డీఏ కూటమి చేస్తున్న కుటిల ప్రయత్నాలను ప్రజల్లోకి వెళ్లి వారిని కూడా ఉద్యమంలో భాగస్వాములుగా చేస్తామని తెలిపారు. రైతులు, రైతు కూలీలు, యుపిఎ భాగస్వామ పార్టీలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలు కూడా ఈ ఉద్యమానికి మద్ధతుగా నిలవాలని కోరారు. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు అమర్ జహా బేగ్ దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కూడా దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతాడ వెంకటేశ్వరరావు, మోతా శారద, బత్తిన చంద్రరావు, డాక్టర్ రాజశేఖర్, కిశోర్‌కుమార్ జైన్, మేడవరపు భద్రందొర, చామర్తి లీలావతి, చిన్నం మురళీకృష్ణ, శాకా పుల్లారావు, నల్లా వీర్రాజు, పాకా సతీష్, పి.ఎస్.ఎన్.రాజు, సత్య ప్రసాద్, వీరభద్రరావు, కె.వి.ఆనంద్ కుమార్, ఏసేబు, మహమ్మద్ ఫసివుల్లా బేగ్, ఐ.సత్యనారాయణ, తాడి సూరిబాబు, కాకర్ల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సేవా తపనకు గౌరవరా గెడ్డం శివకి యూత్ ఐకాన్-2026 అవార్డు



విజయవాడ, సింహగర్జన ప్రతినిధి, జనవరి 11 : స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకొని పాన్ ఇండియా సోషియో కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివేకానంద జాతీయ పురస్కారోత్సవం ఆదివారం విజయవాడలో ఘనంగా జరిగింది. విజయవాడలోని హోటల్ ఐలాపురంలో జరిగిన ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన వివిధ రంగాల నిష్ణాతులను సత్కరించి పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా కడియం మండలం బుర్రి లంక గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు, చిరు సేవా సమితి అధ్యక్షుడు గెడ్డం శివ రత్న గణపతికి 'స్వామి వివేకానంద యూత్ ఐకాన్ -- 2026' అవార్డును ప్రధానం చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల పరిధిలోని యూత్ ఐకాన్ అవార్డుకు గెడ్డం శివ రత్న గణపతి ఎంపిక కావడం విశేషం. పాన్ ఇండియా సోషియో కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు అద్దంకి రాజా ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు అంతర్జాతీయ శ్రీశ్రీ కళావేదిక సీఈవో కళారత్న కత్తిమండ ప్రకాష్ సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అమెరికా తానా తెలుగు అసోసియేషన్ అధ్యక్షుడు జయరామ్ కోమటి, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ పి.చంద్రశేఖర్, ఎన్నారై టీడీపీ సెల్ కోఆర్డినేటర్ చప్పిడి రాజశేఖర్ తదితర ప్రముఖులు పాల్గొని గెడ్డం శివ రత్న గణపతికి యూత్ ఐకాన్ అవార్డు అందజేశారు.

ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ గెడ్డం శివ రత్న గణపతి చిరు సేవా సమితి ద్వారా వేలాదిమందికి రక్తదానం చేయించి అనేక మంది ప్రాణాలను కాపాడటంతో పాటు, పేదలకు సహాయం, యువతను సేవా కార్యక్రమాల వైపు ప్రేరేపించడం, సామాజిక చైతన్యం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. నిరంతర సేవా కార్యక్రమాలతో యువతకు ఆదర్శంగా నిలుస్తున్న గెడ్డం శివ రత్న గణపతికి యూత్ ఐకాన్ అవార్డు రావడం సముచితమని వారు అభిప్రాయపడ్డారు. ఈ అవార్డు తనకు లభించడం వెనుక సహకరించిన ప్రతి ఒక్కరికీ గెడ్డం శివ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజానికి మరింత సేవ చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు

# సచ్చిదానందమే పరమానందం

## కంది హరేకృష్ణ టెంపుల్ బాధ్యులు శ్రీ గోకులేష్ ప్రభుజీ



(పెన్ గన్ జహీరాబాద్, జనవరి 11):

మనిషి తాత్కాలిక సుఖాల కోసం వేంపర్లాడుతూ శాశ్వతమైన ఆనందాన్ని కోల్పోతున్నాడని సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ టెంపుల్ బాధ్యులు శ్రీ గోకులేష్ ప్రభుజీ ఆవేదన వ్యక్తం చేశారు. అనునిత్యం జ్ఞానంతో కూడిన చింతన చేస్తూ సదా కృష్ణ భక్తిలో లీనమైనవారికి సచ్చిదానందం కలుగుతుందని అదే జీవన పరమానందమని పేర్కొన్నారు. జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం స్థానిక శ్రీ వెంకటేశ్వరాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సత్సంగ సమావేశంలో ఆయన పాల్గొని ప్రవచించారు.మనిషికి ఉన్న ఇంద్రియాలు స్వీయ తృప్తి కోసం కాకుండా శ్రీకృషుడి సేవకోసం వినియోగించాలని సోదాహరణంగా వివరించారు. ఇంద్రియాలను విషాపూరిత సర్పాలతో పోలుస్తూ ఇంద్రియాలను కట్టడి చేసినపుడే భగవద్భక్తి యందు ప్రేరణ కల్గుతుందని తద్వారా దుఃఖలయానికి నెలవుగా ఉన్న ప్రపంచంలో మనిషి ఆనందంగా గడపవచ్చని సెలవిచ్చారు. సాంఖ్య యోగంలోని 58 వ శ్లోకాన్ని వివరిస్తూ తాబేలు ఏ రకంగా తనకు అవసరమున్నపుడే తన శరీర భాగాలను బయటకు తీస్తుందో అదేవిధంగా మనిషి తన అవసరార్థం ఇంద్రియాలను ఉపయోగించుకుంటూ సత్కర్మలను ఆచరించాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచం మొత్తం యుద్దానికి కాలు దువ్వుతున్నాయని అయితే ఇది చెడు పర్యావసనాలకు దారి తీస్తుందని ఆందోళన వెలిబుచ్చారు. భవిష్యత్ తరాలకు ప్రభుపాదుల వారు అందించిన హితోపదేశాలు మానవాళి మనుగడకు దోహదపడే విధంగా ఉన్నాయని వాటిని అవగతం చేసుకొని ఆచరించడమే కృష్ణ భక్తుల కర్తవ్యమని బోధించారు.అంతకు ముందు రసరమ్యకర కీర్తనలు ఆలపిస్తూ మహీంద్రా కాలనీ వీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. కీర్తనలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ భక్తులు పారవశ్యంలో మునిగిపోయారు.భక్తుల కోలాహలాలమధ్య 189వ నగర సంకీర్తన వైభవంగా ముగిసింది

# సర్పంచ్ శివన్న ను శాలువాతో సన్మానించిన బి ఎస్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు మానియర్ పల్లి నర్సమ్మ





(ప్రతినిధి జహీరాబాద్)

ఝరాసంగం మండల పరిధిలోని కొల్లూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఇటీవల సర్పంచ్ గా ఎన్నికైన చింతల్ గట్టు శివరాజ్( శివన్న) కు బహుజన సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షురాలు మానియర్ పల్లి నర్సమ్మ శాలువాతో ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షురాలు మాట్లాడుతూ శివన్న బి ఎస్ ఎస్ అధ్యక్షులు గా పని చేసి పలువురి మన్నలను పొందిన నాయకులు శివన్న అని అన్నారు. అదేవిదంగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేశారు అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఝరాసంగం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయికోటి నర్సిములు జర్నలిస్ట్ లు మాణిక్ పటేల్ చందు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# సిబ్బందిని పెంచి... పారిశుద్ధ్యం గురించి మాట్లాడండి ఎమ్మెల్యే గారు

## - సిబ్బంది కొరత ఉందని కమీషనర్ ఎందుకు చెప్పడం లేదు

## - ఏఐటీయూసీ నాయకులు మీడియా ద్వారా ఖండన

పిఠాపురం, సింహగర్జన ప్రతినిధి, జనవరి 11 : సంక్రాంతి సంబరాలని నియోజకవర్గం పర్యటించిన పిఠాపురం శాసనసభ్యుడు, ఏపి డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ మోహన్ నగర్ లో పారిశుద్ధ్యం బాగాలేదని నేను చీపురుతో ఊడవాల అన్న డిప్యూటీ సీఎం తగిన సిబ్బంది ఉన్నారా..? లేరా అనేది తెలియదా..? పక్కనే ఉన్న కమీషనర్ సిబ్బంది కొరత గురించి ఎందుకు మాట్లాడలేదని ఆదివారం ఏఐటీయూసీ నాయకులు సాకా రామకృష్ణ మీడియా ద్వారా వ్యాఖ్యానించారు. సిబ్బంది కొరత ఉంది. కార్మికుల మీద పని భారం పడుతుంది. సిబ్బంది పెంచండి అని ఏళ్లతరబడి మోర పెట్టినా అధికారులు గాని, ప్రభుత్వాలుగాని పట్టించుకోలేదని సమస్యలు తెలుసుకోకుండా ఈరోజు పారిశుద్ధ్యం బాగోలేదని చెప్పడం విడ్డూరంగా ఉందని ఆయన మండ్డిపడ్డారు. చనిపోయి వారు చనిపోయినట్టు గానే ఖాళీలు ఉన్న రిటైర్మెంట్ అయిన వారి స్థానంలో పోస్టు నియమకాలు జరగలేదని దసలవారిగా పోరాడుతున్న పట్టించుకోలేదని, సిబ్బంది లేకుండా పారిశుద్ధ్యం ఎలా మెరుగుపడుతుంది అని ఆయన అన్నారు

# కమనీయంగా గోదాదేవి రంగనాథుల కళ్యాణం

జహీరాబాద్, జనవరి 11:)

జహీరాబాద్ పట్టణంలోని హనుమాన్ మందిరం ప్రాంగణంలో ధనుర్మాసం సందర్భంగా గోదాదేవి శ్రీ రంగనాథుల కళ్యాణం ఆదివారం నాడు కమనీయంగా సాగింది. ఆండాళ్ స్వరూపమైన గోదాదేవి శ్రీకృష్ణుడినే పరిణయం చేసుకోవాలనే తలంపుతో తన జీవిత సర్వస్వం అంకితం చేసినందుకు గాను ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక మహేశ్వరి సమాజ్ మహిళా భక్త బృందం గోదాదేవి శ్రీరంగనాథ్ లను అందంగా అలంకరించి పరిణయ వేదికను ఏర్పాటు చేశారు. గోదా రంగనాథుల కీర్తనలు ఆలపిస్తూ ఘనంగా వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా వధూవరులైన గోదా రంగనాథులకు పట్టు వస్త్రాలను సమర్పించి అట్టహాసంగా కళ్యాణం జరిపించారు. కమనీయంగా సాగిన ఈ వేడుకల్లో మహేశ్వరి మహిళా సమాజ్, హనుమాన్ మందిరం ఆలయ కమిటీ, నగర సంకీర్తన బృందం పాల్గొనగా, భక్తులకు మహాప్రసాదాన్ని అందజేశారు.

# హుగ్గెల్లిలో ఘనంగా 154వ పల్లె సంకీర్తన

జహీరాబాద్, జనవరి11)

జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలో ఆ గ్రామ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం 154వ పల్లె సంకీర్తన ఘనంగా జరిగింది. గ్రామ ప్రధాన దేవాలయం శ్రీ ఆంజనేయ స్వామి మందిరం నుండి శోభాయాత్ర ప్రారంభమై గ్రామ ప్రధాన వీధుల గుండా సాగింది. హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే అంటూ నినందిస్తూ భక్తి శ్రద్దలతో కీర్తనలు ఆలపించారు. చిన్నారులు, మహిళలు, పురుషులు సాంప్రదాయ వస్త్రధారణ ధరించి భక్తి పూర్వకంగా ఈ శోభయాత్రలో పాల్గొన్నారు. గ్రామ ప్రధాన కూడళ్ళలో భక్తులు చేసిన నృత్యాలు ఆహుతులను ఆకట్టుకొన్నాయి. అనంతరం జహీరాబాద్ స్వస్తిక్ రెస్టారెంట్ యాజమాన్యం ప్రసాద వితరణ జరిపారు

# జన్మదిన వేడుకల్లో యువ నేత ఉదయ్ శంకర్ పాటిల్




రాయికోడ్

ఝరాసంగం మండలం ప్యారవరం గ్రామ పంచాయితీ సెక్రటరీ రాజకుమార్ కుమారుని జన్మదిన వేడుకలో పాల్గొన్న యువనాయకులు మాజీ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఉదయ్ శంకర్ పాటిల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాయికోటి నర్సింలు, డాక్టర్ జాన్ శ్రీకాంత్, కొల్లూరు సర్పంచ్ చింతలగట్టు శివరాజ్, సాక్షి న్యూస్ రిపోర్టర్ రాజశేఖర్ ,ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు రాంపూర్ ప్రకాష్,కొల్లూరు వార్డు సభ్యులు వై నగేష్,మాజీ వార్డు సభ్యులు ఎం విష్ణు, ఆశీర్వాదం,రాంపూర్ సంతు,సాగర్ తధితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి జన్మదిన శుభకాంక్షలు తెలియజేశారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి -యువ నేత ఉదయ్ శంకర్ పాటిల్

ఝరాసంగం)

.గ్రామ మైదానంలో ప్రేడ్స్ లెవెల్ క్రికెట్ పోటీలు రెండు రోజులు పాటు కొనసాగాయి చివరి రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ ఝరాసంగం మండల యువ నేత ఉదయ్ శంకర్ పాటిల్ హాజరై క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. .ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి సంవత్సరం గ్రామ యువకులు ఈ క్రికెట్ టోర్నీను నిర్వహించడం పట్ల హర్షవ్యక్తంచేశారు.ఈకార్యక్రమంలో కొల్లూర్ సర్పంచ్ చింతల్ గట్టు శివరాజ్ కాంగ్రెస్ నాయకులు రాయికోటి నర్సిములు డాక్టర్ జాన్ శ్రీకాంత్, రాజాక్, అనిల్ శివ మౌలానా ఇస్మాయిల్ ఇమ్రాన్ ఖాజా, క్రికెట్ టోర్నీ నిర్వహకులు,గ్రామ ప్రజలు,క్రీడా కారులు తదితరులు పాల్గొన్నారు

# వేదిక నుండి వెండితెరకు -హాస్య నటుడు అల్లు రామలింగయ్య

అల్లు రామలింగయ్య (అక్టోబర్ 1, 1922 – జూలై 31, 2004) సినీ నటుడు, నిర్మాత. అతను హాస్యం మూడు తరాల సినీ ప్రేక్షకులను అలరించింది. అతను కుటుంబ సభ్యుల్లో చాలామంది సినీ పరిశ్రమకు చెందినవారే. అతను కుమారుడు అల్లు అరవింద్ సినీ నిర్మాత. తెలుగు సినిమా పరిశ్రమలో కథనాయకుడైన చిరంజీవి అతని అల్లుడు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో 1922 అక్టోబర్ 1న అల్లు రామలింగయ్య జన్మించాడు. అతను తాత అల్లు సుబ్బారాయుడు హయాంలో వీరికి చాలా ఆస్తులు ఉండేవి. అతను దాన గుణం వల్ల అవి కరిగిపోయాయి. అతను కుమారుడు అల్లు వెంకయ్య మరల వ్యవసాయం చేసి మళ్ళీ నిలదొక్కుకున్నాడు. వెంకయ్య సతీమణి సత్తెమ్మ. వీరికి నరసయ్య మూర్తి, నారాయణ మూర్తి, చంటి, రామలింగయ్య, కృష్ణారావు, సూర్యనారాయణ, సత్యవతి మొత్తం ఏడు మంది సంతానం. పాలకొల్లులో ఉన్న క్షీర రామలింగేశ్వర స్వామి గుర్తుగా కొడుక్కి రామలింగయ్యని పేరు పెట్టుకున్నారు.

రామలింగయ్యకు చదువు పెద్దగా అబ్బలేదు. తన సహచరులతో కలసి ఆకతాయిగా తిరుగుతూ అందరినీ అనుకరిస్తూ నవ్వించేవాడు. ఇదే క్రమంతో నాటకాల్లో నటించాలనే ఉత్సాహం పెరిగింది. ఊళ్లోకి ఎవరు నాటకాల వాళ్ళు వచ్చినా వారి వెంటే తిరుగుతూ ఉండేవాడు. వాళ్లతో స్నేహం చేయడం, ఏదైనా చిన్న వేషం ఇమ్మని అడగడం నిత్యకృత్యంగా చేసుకున్నాడు. ఎట్టకేలకు భక్త ప్రహ్లాద నాటకంలో బృహస్పతి వేషం వేసే అవకాశం వచ్చింది. అదీ మూడు రూపాయలు ఎదురిచ్చేట్టుగా ఇంట్లో వాళ్ళకి తెలియకుండా వేసాడు. నాటకానుభవం పెద్దగా లేకున్నా కొద్దిపాటి నటనావగాహనతో తన వేషం మెప్పించాడు. ఆ తరువాత ఇంట్లోంచి బియ్యం దొంగతనం చేసి వాటిని అమ్మి నాటక కాంట్రాక్టరుకు ఇచ్చాడు.

**- అలా మొదలైంది అల్లు నట జీవితం.**

అల్లు నాటకాల్లో నటిస్తూనే, తన సామాజిక బాధ్యతను గుర్తెరిగి గాంధీజీ పిలుపునందుకుని క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలు కెళ్లాడు. జైలులో కూడా తోటివారిని పోగేసుకుని నాటకాలాడేవాడు. మరోవైపు అంటరానితనంపై పోరు సలిపాడు. అల్లు నాటాకాలు చూసిన గరికపాటి రాజారావు చిత్రసీమలో తొలిసారిగా 1952లో పుట్టిల్లు చిత్రంలో కూడు-గుడ్డ శాస్త్రి తరహా పాత్రను అల్లుచే వేయించాడు. ఆ తరువాత హెచ్.ఎం.రెడ్డి వద్దంటే డబ్బులో అవకాశం వచ్చింది. పుట్టిల్లు చిత్రం నిర్మాణకాలంలో తన భార్యా నలుగురు పిల్లలతో మదరాసుకు మకాం మార్చాడు. అల్లు తన కుటుంబాన్ని పోషించేందుకు చాలా కష్టాలు పడ్డాడు. మరోవైపు హెూమియో వైద్యం నేర్చుకున్న అల్లు ఏమాత్రం తీరిక దొరికినా ఉచిత వైద్యసేవలందించేవాడు. ప్రారంభంలో ఎన్నో అవాంతరాలు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో చిత్రసీమలో నిలద్రొక్కుకున్నాడు. అల్లు హాస్యపు జల్లునేకాదు కామెడీ విలనిజాన్ని కూడా బాగా రక్తి కట్టించాడు. అల్లు రామలింగయ్య నటించిన చిత్రాలలో ఆణిముత్యాలుగా చెప్పుకోదగ్గవి మూగమనసులు, దొంగరాముడు, మాయాబజార్, ముత్యాల ముగ్గు, మనవూరి పాండవులు, అందాలరాముడు, శంకరాభరణం మొదలైనవి ఉన్నాయి. ముత్యాలముగ్గు సినిమా చిత్రీకరణకు ముందు అతను కుమారుడు ఆకస్మికంగా మరణించినా బాధను మనసులో అణుచుకుని షూటింగ్‌లో పాల్గొన్నాడు అల్లు. సుమారు 1030 సినిమాల్లో కామెడీ విలనీ, క్యారెక్టర్ పాత్రలు చేసాడు. 1116 చిత్రాల్లో నటించాలనే కోరిక అతనుకు తీరలేదు. ఆతను అభినయించిన చాలా పాటలకు బాలు గళం సరిగా అమరి పోయింది. మనుషులంతా ఒక్కటే చిత్రంలో ముత్యాలు వస్తావా అడిగిందీ ఇస్తావా అనే పాట అప్పట్లో హిట్. అల్లు రామలింగయ్య నిర్మాతగా గీతా ఆర్ట్స్ బ్యానర్ నెలకొల్పి బంట్రోతు భార్య, దేవుడే దిగివస్తే, బంగారు పతకం చిత్రాలను నిర్మించాడు. చాలాకాలం తర్వాత అల్లు 90 దశకంలో డబ్బు భలే జబ్బు చిత్రం తీసాడు. రేలంగి, రమణారెడ్డి, కుటుంబరావు,



బాలకృష్ణ వంటివారి కాలంతో మొదలు ఈతరం హాస్యనటులు వరకూ కొనసాగిన ఏకైక హాస్యనటుడు అల్లునే. ఆమ్యామ్య.. అప్పుం అప్పుం లాంటి ఊతపదాలు అతను సృష్టించినవే.

**పురస్కారాలు, సన్మానాలు**

యాభైయేళ్లపాటు సినిమాల్లో నవ్వుతూ నవ్విస్తూ యావత్ తెలుగు ప్రజానీకాన్ని అలరించిన అల్లును వరించిన సన్మానాలు, గౌరవాలు, అవార్డులు అసంఖ్యాకమైనవి. భారత ప్రభుత్వం 1990లో 'పద్మశ్రీ' అవార్డుతో గౌరవించింది. రేలంగి తరువాత 'పద్మశ్రీ' అందుకున్న హాస్యనటుడు అల్లునే.

2001వ సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యున్నత 'రఘుపతి వెంకయ్య' అవార్డు ఇచ్చింది. పాలకొల్లులో అతను విగ్రహం నెలకొల్పారు. తన కొడుకు అల్లు అరవింద్ నిర్మాతగా స్థిరపడటం, అల్లుడు చిరంజీవి మెగాస్టార్ గా ఎదగడం, మనవడు అల్లు అర్జున్ హీరోగా మారడం అయనకు జీవితంలో సంతృప్తినిచ్చిన అంశాలు. అతని చివరి చిత్రం 'జై '. అల్లు రామలింగయ్య 2004 జూలై 31వ తేదీన తన 82వ ఏట కన్నుమూసాడు. మరణించే నాటికి తెలుగు చిత్రసీమలో అల్లురామలింగయ్యది ప్రత్యేక స్థానం. భౌతికంగా లేకపోయినా అతను హాస్యం చిరంజీవిగా ప్రజల్ని అలరిస్తూనే ఉంటుంది. 2013లో భారత చలనచిత్ర పరిశ్రమ వందేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంలో విడుదలయిన 50 తపాలా బిళ్ళలలో ఒకటి అల్లు రామలింగయ్య జ్ఞాపకార్థం విడుదలయింది.




## కందుకూరు నియోజకవర్గంలో ఎంపి, ఎంఎల్ఏ నేటి పర్యటన వివరాలు

కందుకూరు   నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావులు కలిసి సోమవారం కందుకూరు నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉదయం 10.30 గంటలకు మన్నేటికోట (ఉలవపాడు మండలం),మధ్యాహ్నం 12 గంటలకు అంగిరేకులపాడు (లింగసముద్రం మండలం) ,మధ్యాహ్నం 12.45 గంటలకు జంగాలపల్లి (మేదరమెట్లపాలెం పంచాయితీ, లింగసముద్రం మండలం)ఫూ= చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్ లను నేతలు ప్రారంభిస్తారు. తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనవలసినదిగా కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి కోరుతున్నారు .

### దివి తిరుపతి నాయుడును పరామర్శించిన ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు,

కందుకూరు నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు దివి తిరుపతి నాయుడు అనారోగ్యంతో, విజయవాడలోని ఎన్నారై ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ఆదివారం ఉదయం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తిరుపతి నాయుడును పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు..



# ఇందూరు గడ్డపై మానవ హక్కుల మహాసభ

## -ఎన్ హెచ్ ఆర్ సి. నిజామాబాద్ జిల్లా సమావేశం గ్రాండ్ సక్సెస్ -హాజరైన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య


(పెన్ గన్ నిజమాబాద్,జనవరి11:)

జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) నిజామాబాద్ జిల్లా కమిటీ అధ్యక్షులు మాల్వేకర్ ధర్మేందర్ అధ్యక్షతన జిల్లా ముఖ్య నాయకుల సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య హాజరై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ హక్కులను, బాధ్యతలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. బలమైన లీగల్ ప్రొసీజర్ తో, ప్రోటోకాల్ సిస్టంతో ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏర్పడిన జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) పేద ప్రజల తరపున ప్రశ్నించే గొంతుకగా,బలమైన వేదికగా తయారైందని ఆయన అన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడే వ్యక్తులను ఈ సమాజంలో దోషులుగా చూపిస్తామని ఆయన అన్నారు. అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం ప్రతి భారత పౌరుడు బాధ్యతగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి వ్యక్తి శక్తిగా తయారైనప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. రాష్ట్ర మీడియా కమిటీ సభ్యులు తీగల మల్లికార్జున గౌడ్ మాట్లాడుతూ ఎన్ హెచ్ ఆర్ సి. లో చేరి




లీడర్ గా ఎదగాలని విద్యావంతులకు, మేధావులకు విజ్ఞప్తి చేశారు. మెదక్ జిల్లా అధ్యక్షులు ములకలపల్లి సాయి ప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి పెన్ను, పేపర్ ద్వారా తమ హక్కులను సాధించుకోవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఇన్చార్జి వడ్ల సాయికృష్ణ, జగిత్యాల జిల్లా ప్రచార కార్యదర్శి సామల లక్ష్మీనారాయణ, జగిత్యాల పట్టణ అధ్యక్షులు, జిల్లా మీడియా కన్వీనర్ గుగ్గిళ్ళ సత్యనారాయణ, నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, అధికార ప్రతినిధి సముద్రాల మాధురి, జిల్లా సలహాదారు రఘురాజు, జిల్లా ఉపాధ్యక్షులు వెనిగల్ల సురేష్, ఆర్ రవీందర్, బడే భారతి, జిల్లా ప్రచార కార్యదర్శి షేక్ గౌస్, చండాలియా నరేందర్, డాక్టర్ లింగాగౌడ్, నిజామాబాద్ నగర అధ్యక్షులు జే లక్ష్మణ్, ఫయాజనుద్దీన్, చింతకింది సంతోష్, సర్దార్ నరేందర్ సింగ్, దినేష్ కుమార్, తాటి శ్యాం కుమార్, శివకుమార్, కామారెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురికి నియామక పత్రాలు అందించారు.




Published and Owned by Yandra Sri Veera Venkata Suneel Kumar, Door No : 14-1-52, Beside Union Bank of India, Main Road, Pithapuram, Kakinada District, AP, Pin : 533450. Cell - 9966655091. Registration No : AP-03-0000025, Email ID : kumarjournalist555@gmail.com, Editor : Dr Suneelkumar Yandra, Chief Editor : Maddirala Roja, www.simhagarjana.com